తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
04 అక్టోబర్ 2025
పేజీలు : 12
Follow :





# వైభవంగా దసరా

◆ పదేళ్ల తర్వాత రాజకీయలోకి వస్తా జగ్గారెడ్డి
◆ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా వేడుకలు

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 03 (జనం సాక్షి)**
సంగారెడ్డిలో దసరా వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా దసరా పండుగ వేడుకలను నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్ మందిరం నుండి సీతారాముల దుర్గామాత ఊరేనుండి భక్తిశ్రద్ధలతో నిర్వహించి సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం ఘనంగా దసరా వేడుకలను కన్నుల పండుగగా దసరా వేడుక లను నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. యువకులు చెడు అలవాట్లకు దూరం ఉండాలని అన్నారు. రానున్న ఎమ్మెల్యే ఎన్నికలలో తన భార్య నిర్మల జగ్గారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటుందని



అన్నారు. పార్టీలో ఉన్న నాయకులకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం జమ్మి చెట్టు పూజ నిర్వహించి దసరా వేడుకలను నిర్వహించారు రావణ సూర్యుని దహనం బాణ సంచాలతో ప్రజలను ఎంతగానో దసరా వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీజీఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల



జగ్గారెడ్డి, కుమార్తె జయ రెడ్డి గుణ చైతన్య రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి, తోపాజి అనంత కిషన్, గంగేరి శ్రీహరి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.
మిగతా2,5లలో

# గాంధీజి జీవితం ఆదర్శం

◆ ఘనంగా గాంధీజీ జయంతి



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 3(జనం సాక్షి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీ జయంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాంగా జిల్లా ఎస్పీ కార్యాల యంలో ఎస్పీ వినీత్ పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 2న మనం జరుపుకునే గాంధీ జయంతిని ఐక్యరాజ సమితి ప్రకటన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆహింస దినంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ,శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3(జనం సాక్షి):** మహనీయుడు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం జిల్లా కలెక్ట



రేట్‌లో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటా నికి ఆర్డీఓ రామచంద్ర నాయక్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకో వాలన్నారు. అహింసా మార్గంలో బ్రిటిష్ వారితో పోరాడి భారతదే శానికి స్వాతంత్రం అందించిన మహాత్ముడు గాంధీజీ అని కొనియాడారు. ఉద్యోగులు పాల్గొన్నారు.
మిగతా 6లో..

# కట్టుకున్న వాడే కాలయముడై...



**మక్తల్, అక్టోబర్ 03 (జనంసాక్షి)**
మక్తల్ మండలంలోని సత్యారం గ్రామంలో భర్త చేతిలో భార్య దారుణ హత్య జరిగిన సంఘటన చోటుచేసుకుంది. వినోద అనే ఆమెను భర్త కృష్ణారెడ్డి అనే వ్యక్తి పొలంలో భోజనం తర్వాత కత్తితో దారుణంగా నరికి పరారయ్యాడు. వినోద అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పండగ పూట ఫైజాబాద్‌లో విషాదం



**చిలప్ చేడ్, 03 అక్టోబర్ జనంసాక్షి :** మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామంలో పండగపూట విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదవశాత్తు చెరువు(కుంట)లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం ఫైజాబాద్ గ్రామానికి చెందిన చాకలి బాలేష్(30) ఉపాధి కోసం కుద్బుల్లాపూర్ మండలంలోని బోరంపేటలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. పండగ కోసం అని గత మూడురోజుల క్రితం గ్రామానికి వచ్చాడు. గ్రామంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి అమ్మవారి ముందర ఉన్న పూజ సామాగ్రి కొత్త బట్టల్లో చుట్టి చెరువు(కుంట)లో వేయడానికి వెళ్ళిన బాలేష్ ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దసరా పండగ రోజు యువకుడు మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు. బాలేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య విమల కూతురు నక్షత్ర,కుమారుడు అక్షయ్ ఉన్నారు. భార్య విమల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నర్సింలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు అండగా అంటా

### మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, అక్టోబర్ 3 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల సంగినేనిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబాలను గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. సంగినేనిపల్లి గ్రామంలో అనారోగ్యాలతో బాధపడుతూ మృతి చెందిన అవుటం వెంకటయ్య, రగణమోని బోడ నరసింహ కుటుంబాలకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన అవటం వెంకటయ్యకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు సాయిరాం చదువు మధ్యలో వదిలేసి ఆర్థిక పరిస్థితుల వలన చదువుకు దూరమయ్యారని చెప్పిన కాంగ్రెస్ నాయకులు, వెంటనే మంత్రి స్పందించి ఆ విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ మౌలాలి, చిన్నారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మీసాల మోహన్, ధనుంజయుడు, రామ్ రెడ్డి, రామచంద్రయ్య, టైలర్ రాముడు, బసవరాజు, భరత్ రెడ్డి, రాజు, మీసాల రమేష్, కురుమయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డబ్బులు డిమాండ్ చేసిన ఎస్సై రవీందర్ పై వేటు

### సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ పై సస్పెన్షన్ వేటు
### శాఖపరమైన చర్యలకు సిఫార్సు చేసిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (జనం సాక్షి)**
ఓ కేసు దర్యాప్తులో భాగంగా ఒక వ్యక్తి నుండి డబ్బు డిమాండ్ చేసిన ఎస్ఐ రవీందర్‌పై వేటు పడింది. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సీరియస్‌గా ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా పై అధికారులకు శాఖా పరమైన చర్యలకు సిఫార్సు చేయడంతో మల్టీ జోన్-×× ఐజీపీ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు సంభందించిన ఓ కేసులో మిగతా 5లో..

# వైభవంగా దసరా



**సంగారెడ్డి, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని బత్కూర్ గ్రామంలో దసర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గ మాత మంటప నిర్వహకులకు మండలంలోని బత్కూర్ గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస్ శాలువతో ఘనంగా సన్మానం చేశారు.

**చిలప్ చేడ్ మండలంలో**



**చిలప్ చేడ్, 03 నవంబర్ జనంసాక్షి :** మండలంలోని ఆయా గ్రామాలలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలలోని పెద్దలు విజయదశమి పండుగను పురస్కరించుకొని జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి జమ్మి ఆకుతో ఒకరినొకరు అల్లాయబలై తీసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ చిన్న పెద్ద తేడా లేకుండా విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

**భక్తి శ్రద్ధలతో శమి చెట్టుకు పూజలు**





**సంగారెడ్డి, అక్టోబర్ 3(జనం సాక్షి)**

విజయదశమి(దసరా పండగ) పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ఆలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల ఆదర్శనగర్ కాలనీని బంగారు మైసమ్మ ఆలయ ప్రాంగణంలో బంగారు మైసమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా షమీ చెట్టుకు ప్రత్యేక పూజ నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కిష్టారెడ్డి, శ్రీకాంత్, రాజిరెడ్డి, లోహిత్, బద్రి, సురేష్,మురళి, కాంతయ్య, కిరణ్ కుమార్,మాణిక్యం, మరియు కాలని వాసులు సురేష్,బ్రహ్మం,రామకృష్ణ ,మాణిక్ రెడ్డి మహిళలు, సంధ్య, శ్రీజ, కీర్తి, వెంకటేశ్వర పాల్గొన్నారు.

**అజ్జమర్రిలో దుర్గ భవాని శోభయాత్ర**

**చిలప్ చేడ్,03 అక్టోబర్ జనంసాక్షి :** దేవి శరన్నవరాత్రులు ముగించుకొని దుర్గాభవాని మాతకు ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. దేవి శరన్నవరాత్రులు చిలప్ చేడ్ మండలంలోని అజ్జమర్రి ఫైజాబాద్ చిలప్ చేడ్ గ్రామాలలో దేవి దుర్గ భవాని మాతకు ఆయా గ్రామాలలో మహిళలు కోలాటాలు ఆడుతూ డీజే పాటలతో అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా





గ్రామాలలోని యువకులు మహిళలు భారీగా పాల్గొని ఆటపాటలతో దుర్గ భవాని శోభాయాత్రను భవాని స్వాములతో ఘనంగా నిర్వహించుకున్నారు.



**రాజాపూర్ ,అక్టోబర్ 2(జనంసాక్షి) :** మండల పరిధిలోని గ్రామాల్లో దసరా పండగ సందర్భంగా దసరా సంబురాలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. చోక్కంపేట్ గ్రామంలో నిర్వహించిన దసరా పండగలో అభిమన్యు రెడ్డి గ్రామస్తులతో కలిసి, జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఘనంగా విజయదశమి పండుగ**



**మల్దకల్ అక్టోబర్ 3 (జనంసాక్షి)**

చెడుపై మంచి సాధించడానికి విజయదశమి పర్వదినం జరుపుకుంటారని ప్రతి ఒక్కరూ మంచి నడవడికతో ముందుకు సాగాలని దేవాలయ అర్చకులు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ ద్వారా స్థానిక శమీ వృక్షము దగ్గర ప్రత్యేక పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యచంద్రారెడ్డి,పట్వారి అరవిందరావు,అర్చకులు రమేష్,మధుసూదనాచారి, దీరేంద్రదాసు,రాఘవేంద్రదాస్, చంద్రశేఖర రావు,వాల్మీకి పూజారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**శ్రీ తిమ్మప్ప స్వామికి పవళింపు డోలిక వితరణ**

**మల్దకల్ అక్టోబర్ 3(జనంసాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి కొత్తకోటకు చెందిన భక్తురాలు సరోజినీదేవి టేకుతో తయారు చేయించిన స్వామివారికి నిత్య తొట్ల పూజ పవళింపు సేవ డోలికనుఅందజేశారు. విజయ



దశమి పర్వదినం రోజున స్వామివారికి పూజలు నిర్వహించి పవళింపు డోలికను అందజేశారు. అనంతరం అర్చకులు, వాల్మీకి పూజారి దాతను స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. పట్వారి అరవిందరావు, రమేష్,వాల్మీకి పూజారులు ఉన్నారు.



**రాజాపూర్, అక్టోబర్ 3(జనంసాక్షి) :** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో దుర్గమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు రాజరాజేశ్వరీ అవతారంగా



దుర్గమాత దర్శనమిచ్చారు. చివరి రోజు చిత్తనూరి రవికుమార్ దంపతులు, చిత్తనూరి వినోద్ కుమార్ దంపతులు, రవీంద్ర చారి దంపతులు పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 50మంది ఉత్సవ కమిటీ మహిళాలు అంత కలిసి 108 ప్రసాదాలతో మహానైవేద్యం సమర్పించారు. ఈ వంటకాలు ప్రత్యేక ఆకర్షణ నిలచాయి. పూజ కార్యక్రమంలో రామాచారి దంపతులు, శివ ప్రసాద్ దంపతులు, లక్ష్మీ నారాయణ గౌడ్ దంపతులు, పరిగి శ్రీకాంత్ రెడ్డి దంపతులు, రాములు గౌడ్ దంపతులు, మహిళాలు క్రిష్ణ కుమారి, రేణుక, అరుణ, పరిగి ఉమాదేవి, పరిగి దామోదర్ రెడ్డి, సంజీవ్, శివ కుమార్, వెంకటేష్, గుణాకర్, మహిళాలు పాల్గొన్నారు.

**విజయదశమి ఉత్సవాలు**

**- తల్లునూర్ గ్రామంలో దసరా సంబరాలు**

**- ఆకట్టుకున్న చిన్నారుల కోలాటాలు**

**రేవల్లి, అక్టోబరు 03 (జనంసాక్షి)**

రేవల్లి మండలంతో పాటు మండలంలోని గ్రామాలలో దసరా పండుగ ఆయా గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. రేవల్లి మండలంలోని తల్లు నూర్ గ్రామంలో వెంకటేశ్వర ఆలయం దగ్గర వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయదశమి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాలలో చిన్నారులు కోలాటాలతో, మహిళల బొడ్డెమ్మలతో, ఆటపాటలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగింపు కార్యక్రమాలలో పాల్గొని ముగించారు.



**ఆనందోత్సాహాలతో ప్రజలు అలయ్ బాలయ్**

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 03 :** శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవిని వివిధ అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నవరాత్రి ఉత్సవాల చివరి రోజున సంప్రదాయ బద్దంగా వస్తున్న ఆచారంలో భాగంగా గ్రామాలలో గ్రామ పెద్దలు పురవీధుల గుండా ఊరేగింపుగా వచ్చి గ్రామ ఖచ్చీరు, బొడ్రాయి చౌరస్తాల వద్ద ఆయుధ బలి పూజ నిర్వహించారు. కార్యక్రమా నికి స్థానికంగా ఉన్న ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుంచే ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జమ్మి పూజ నిర్వహించి స్నేహితులు, బంధు మిత్రులకు జమ్మి పెట్టి అలయ్ బాలయ్ తీసుకున్నారు. మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

**వైభవంగా దుర్గాదేవి శోభయాత్ర**



**నారాయణపేట అక్టోబర్ 03(జనం సాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో మొదటిసారిగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో దుర్గామాత విగ్రహానికి దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిత్య పూజలందుకున్న దుర్గామాత విగ్రహా ఊరేగింపు శోభయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. చివరిరోజు గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపు శోభయాత్ర జరిపించారు. గ్రామ పురవీధుల గుండా బయలుదేరిన శోభయాత్ర దారి పొడవునా మహిళల నృత్యాలతో ముందుకు సాగింది. అలా బయలుదేరిన దుర్గామాత ఊరేగింపు గురువారం సాయంత్రం నారాయణపేట కొండారెడ్డి పల్లి చెరువు దగ్గర మరోమారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఇటు విజయదశమి సందర్భంగా శ్రీ గిరీ పీఠంపై కొలువైన భవానీమాత ఆలయం, గ్రామంలోని చౌడేశ్వరి మాత ఆలయంలోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం చౌడేశ్వరి మాత ఆలయంలో నిర్వాహకులు భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు.



# సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం

**మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి**

**ఉర్కొండ అక్టోబర్ 3, (జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి ఎంతో కృషి చేస్తుందని మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం లోని జకినాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మపల్లి తండాకు చెందిన రామావత్ మంజుల కు మంజూరైన 60,000/- రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి పేద వాడికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి



చెక్కు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలె చంద్రయ్య, శ్రీను, లింగం, రమేష్ గౌడ్ , మొహమ్మద్ ఖాజా , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్తుడి కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సాయం



**రేవల్లి, అక్టోబర్ 03 (జనంసాక్షి):** గోపాల పేట మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ కాలనీకి చెందిన వడ్డే కురుమయ్య, 46 సంవత్సరాలు, అనారోగ్యంతో బాధపడుతూ సెప్టెంబర్ 25 తేదీన మరణించారు. బుధవారం విషయం తెలుసుకున్న కర్రోల్ల స్వప్న భాస్కర్ మానవతా దృక్పతంతో మృతుని కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి వారికి 5000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లపు మూర్తి, వడ్డే సత్తి, వడ్డే లక్ష్మీపతి, వీరబాబు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## రైతు సంఘం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు



**వీపనగండ్ల, అక్టోబర్ 3 (జనం సాక్షి)**
తెలంగాణ రైతు సంఘం, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య గోపల్ దీన్నే గ్రామ కమిటీల ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కమిటీ సంఘం ఆధ్వర్యంలో విజేతులకు బహు మతులు అందించారు. మొదటి బహుమతి 3,000. శ్రీరామ్ జట్టు, రెండో బహుమతి 2,000 భవాని జట్టు నగదు బహుమతి అందుకున్నారు.గ్రామ మాజీ సర్పంచ్ కురుమయ్య, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, గ్రామ రైతులు ఆంజనేయులు, పేట రాముడు, అబ్దుల్లా రాముడు రైతులందరికీ కలిసి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ రైతు సంఘం అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని,వారిని గుర్తించి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని కోరారు. యువకులు చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చదువు క్రీడల వైపు ముగ్గు చూపాలని కోరారు. గ్రామ రైతులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఉద్యోగం సాధించిన కవితను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**రేవల్లి, అక్టోబరు 03 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు డీఎస్పీగా ఉద్యోగం సాధించిన రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన మండ్ల కవితను, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని, మన మండలం నుంచి డీఎస్పీగా ఉద్యోగం సాధించి మండలానికి మంచి గుర్తింపు తెచ్చారని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు, బాల్ రెడ్డి, రాజయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**మల్దకల్ అక్టోబర్ 3 (జనంసాక్షి)**



మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో గురువారము బావిలో పడి ఊపిరి ఆడక పూజారి హనుమంతు (33) అనే వ్యక్తి మృతి చెందాడు. 12 గంటల సమయంలో మద్యం తాగిన మత్తులో గ్రామంలోని రాజాబావిలో ఈత కొడుతూ ఊపిరాడక ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భార్య శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ పోలీసులు తెలిపారు. గద్వాల ఏరియా హాస్పిటల్ లో పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## డిప్యూటీ కలెక్టర్ దక్కడంతో మిత్ర మండలికే గర్వకారణం

**- స్నేహ మిత్ర మండలి అభినందన**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసి కంట్రోలర్ స్నేహ మిత్ర మండలి సభ్యుడైన శ్రీనివాస్, వసుం ధర దంపతుల కూతురు వీణ గ్రూప్ 1లో డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ దక్కడం మా స్నే హ మిత్ర మండలికి గర్వకా రణమని మిత్ర మండలి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో డిప్యూటీ కలెక్టర్ వీణను మిత్ర సభ్యులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో స్నేహ మిత్ర మండలి సభ్యులు డి.మల్లేష్,మిర్చి వెంకటయ్య,గోపాల కృష్ణ, శీల చంద్రశేఖర్ రెడ్డి, వకీల్ ప్రశాంత్,జగదీష్, జోల విజయ్ ,రాము తదితరులు పాల్గొన్నారు.





## మైపాల్ రెడ్డిని పరామర్శించిన మైనార్టీ నాయకులు

**తూప్రాన్ అక్టోబర్ 3 (జనం సాక్షి):**
రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డిని మనోహరాబాద్ మండల మైనార్టీ నాయకులు పరామర్శించారు. మైపాల్ రెడ్డి తల్లి మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మైనారిటీ జావేద్ తో పాటు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. మహిపాల్ రెడ్డి గారి మాతృమూర్తి స్వర్గస్తులైనందున వారి నివాసం వద్ద వారి అమ్మ చిత్రపటానికి పూల మాల వేసి మైపాల్ రెడ్డి గారి కుటుంబాన్ని ఓదార్చే వారి అమ్మగారికి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## దాతృత్వం చాటుకున్న స్నేహితులు

**- మృతి చెందిన బాల్య మిత్రుని పిల్లల పేరున లక్ష ఫిక్స్ డిపాజిట్**




**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 03 :** తోటి బాల్యమిత్రుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా సతమౌతమవుతున్న సందర్భంలో మేమున్నానంటూ ఆకునూర్ జడ్పీహెచ్ఎస్ 1996-97 10వ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు ముందుకొచ్చారు. పూర్వ విద్యార్థి మృతుడు స్వర్గం సత్యం కుమార్తెల పేరుమీద బాల్య మిత్రులు కలిసి సేకరించిన 1 ఒక లక్ష రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేశారు. శుక్రవారం ఆకునూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వారి కుమార్తెలకు అకౌంట్ బుక్ ను అందజేశారు. చిన్ననాటి మిత్రుడు సత్యం అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో పాటు ఆ కుటుంబానికి తమ బ్యాచ్ కు తీరని లోటని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. తోటి స్నేహితులకు ఎలాంటి కష్టం వచ్చినా తమ బ్యాచ్ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన మునిపల్లి బిఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి, అక్టోబర్ 3(జనం సాక్షి)**
విజయదశమి పండగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ను అలాగే చంటి రాహుల్ కిరణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మండల కేంద్రమైన వట్టిపల్లిలోని ఆందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ నివాసంలో మునిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ తో పాటు నాయకులు బండారి పాండు, బుసారెడ్డిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ గడిల రమేష్ .నాయకులు బండారి శివకుమార్ లు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





## వనపర్తి బిజెపి నాయకులతోనే కేంద్రీయ విద్యాలయం సాకారం

- జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 3 జనం సాక్షి**
వనపర్తి బిజెపి నాయకులతోనే కేంద్రీయ విద్యాలయం సాకారం అయ్యిందని జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ అన్నారు. కేంద్ర క్యాబినెట్లో కేంద్రీయ విద్యాలయం వనపర్తి జిల్లా నాగవరం శివారులో ప్రకటించడంతో వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కోసం కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి,డీకే అరుణమ్మ కి కేంద్ర మంత్రులను పలుమార్లు కేంద్రీయ విద్యాలయం కోసం కలవడం జరిగిందని, వనపర్తి విద్యాపర్తిగా ముందుకు వెళ్తూ కొనసాగుతుందని, తెలియజేస్తూ వీటి ఫలితంగా వనపర్తి జిల్లా కేంద్రం నాగవరం శివారులో కేంద్రీయ విద్యాలయం నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించడంతో వనపర్తి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, దీనివలన బడుగు బలహీన వర్గాల పిల్లలకు మేలు జరుగుతుందని,సంతోషం వ్యక్తం చేశారు. మాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి,జిల్లా కోశాధికారి కుమారస్వామి,ఆఫీస్ సెక్రెటరీ ఆకుపోకు కుమార్,మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,ఐటీ సెల్ కన్వీనర్ అంజి,పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్,మాజీ ప్రధాన కార్యదర్శి రాయన్న,విజయ్ ఉపాధ్యక్షులు అంజి,అశ్విని పవన్,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చాణిక్య,చెన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 విజేతకు ఘన సన్మానం

- డిప్యూటీ కలెక్టర్ పోస్టు వచ్చిన వీణను అభినందించిన నామాజీ, నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసి కంట్రోలర్ శ్రీనివాస్,వసుంధర దంపతుల కూతురు వీణ గ్రూప్ 1లో డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ దక్కడంతో శుక్రవారం మాజీ కౌన్సిలర్ సిద్ధి విశాలాక్షి నివాసంలో బిజెపి నాయకులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ శాలువా కప్పి సన్మానించి మిఠాయి తినిపించి అభినందించారు. బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు ,డాక్టర్ అర్చన,సిద్ధి అభిరామ్, ఎస్.వినయ్, ఎస్.విద్యా తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 3 జనంసాక్షి :** వనపర్తి మండలం,చిమనగుంటపల్లి పడమటి తాండకు చెందిన బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయక్ తండ్రి నేనావత్ చత్రు నాయక్ ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి వెంట మాణిక్యం,చిట్యాలరాము, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు





**తూప్రాన్‌లో ఆరెస్సెస్ శత జయంతి ఉత్సవాలు**
**తూప్రాన్, అక్టోబర్ 3 (జనం సాక్షి):**
తూప్రాన్ పట్టణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) 100 ఏళ్ల శతజయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మహంకాళి దేవాలయం వద్ద ప్రారంభమైన పదసంచలన్ శోభాయాత్రలో దాదాపు 500 మంది స్వయంసేవకులు పూర్ణగణవేష్ లో పాల్గొని కదం కదం కలిపి నినాదాలతో పట్టణ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. భారీ బందోబస్తు శోభాయాత్రలో ఎటువంటి అంతరాయం కలగకుండా తూప్రాన్ ఎస్ఐ శివానందం, సీఐ యాదగిరి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

హాజరైన ప్రముఖులు ఈ కార్యక్రమంలో స్వయం సేవక్ లు మామిడి నివేదన, స్వామి, ఏపూరి రాజు బయ్యా, తాటి వెంకటేష్, గెంటియల నాగరాజు, చర్క వివేక్, మంచి గణేష్, కోడిప్యాక సంతోష్ కుమార్, రామునిగారి అశోక్ కుమార్ గౌడ్, తాటి విఠల్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కంఠాయపాలెం వేణుగోపాల్, శాడ కోటేశ్వర రావు, మామిడి వెంకటేష్, మధు, బొడ్డు శ్రీహరి, బండారు దుర్గరాజు యాదవ్, భూమన్నగారి జానకిరామ్ గౌడ్, రామునిగారి మహేష్ గౌడ్, సిద్ధిరాములు యాదవ్, వెంకట మధుసూదన్ రావు, స్వర్గం వెంకట నారాయణ, మాలే కుమార్ గుప్త, కోడిప్యాక సంతోష్, పోల శ్రీనివాస్, శంకరంపేట నాగరాజు గౌడ్, శ్రీశైలం, బద్రి, చకీలం సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

**బిజ్వార్‌లో శతాబ్దోత్సవం**
**మక్తల్, అక్టోబర్ 03 (జనంసాక్షి)**
బిజ్వార్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్దోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త నర్సింగప్ప మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925 లో స్థాపించడం జరిగిందని తెలిపారు. బిజ్వార్ గ్రామస్తుల ఆద్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన శమీ పూజలో స్వయంసేవలులు పాల్గొన్నారు. శమీ వృక్షానికి పూజారి నరసింహ చారి పూజలు చేశారు. దేవాలయ అధ్యక్షులు దొరోల్ల కృష్ణయ్య ఆయుధ పూజ చేసిన ఆయుధం తో జమ్మి కొట్టారు.అందరూ జమ్మి తీసుకొని మొదట ఆంజనేయ స్వామి కి జమ్మి పెట్టారు.

ఆతర్వాత పూజారి దగ్గర జమ్మి తీసుకొని ఒకరికి ఒకరు జమ్మి పెట్టుకొని దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆయా కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, హెచ్.నర్సింహా, శివ కుమార్, సుధాకర్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.






**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అభిమాను లు గ్రామాల్లో పూర్తి గణవేష్‌తో పతసంచలనం, (ర్యాలీ)నిర్వహించారు. అనంతరం సంఘస్తాన్‌కు చేరుకుని శమి పూజ నిర్వహించారు.

# ఘనంగా రంగారెడ్డి వర్ధంతి



**కౌడిపల్లి అక్టోబర్ 03,(జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, సోదరుడు కీ"శే "చిలుముల రంగారెడ్డి, ఐదవ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, తో పాటు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న చిన్నంరెడ్డి, పెద్ద చిన్నంరెడ్డి, చిలప్ చెడు మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా రంగారెడ్డి వర్ధంతి వేడుకలు**
**శివ్వంపేట అక్టోబర్ 3 జనంసాక్షి:** నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లను ప్రముఖ



సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారి గంగాధర్ శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్. బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, బండారి కిష్టయ్య, బండారి నాగేష్ లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సోదరుడు దివంగత చిలుముల రంగారెడ్డి ఐదో వర్ధంతి వేడుకలు శుక్రవారం మదన్ రెడ్డి నివాసంలో జరిగాయి. ఈ వర్ధంతి కార్యక్రమానికి మండలానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున హాజరై రంగారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.



# ఘనంగా దసరా ఉత్సవాలు


















**మఖ్తల్, అక్టోబర్ 03 (జనంసాక్షి)**

విజయదశమి పర్వదిన వేడుకలు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా పట్టణంలోని దేవాలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. భక్తుల రద్దీతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. విజయదశమి సందర్భంగా పట్టణంలోని శ్రీ నల్ల జానమ్మ దేవాలయంలో నుండి పురవీధుల గుండా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి రాంలీలా మైదానం వరకు రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రిడాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర, ఆంధ్ర కళాకారులు అమ్మవారి వేషధారణలో ప్రదర్శనలు, బ్యాండు మేళాలతో పట్టణ పురవీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గల రాంలీలా మైదానంలో ఆశేష జనవాహిని మధ్య రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు. రాంలీలా మైదానంలో శమీ వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన జనం కేరింతల మధ్య పెద్ద ఎత్తున బాణసంచా పేలుళ్ల తో రావణ దహనం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**రావణ దహనం**

**మాగనూర్ అక్టోబర్ 3 (జనం సాక్షి )**

విజయదశమి సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వద్ద గల ఆవరణలో ఆశేష జనవాహిని మధ్య రావణ దహనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు శమీ వృక్షం వద్ద అలయ పూజారి క్రిష్ణయ్య, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వందల సంఖ్యలో తరలివచ్చిన జనం కేరింతల మధ్య పెద్ద ఎత్తున బాణసంచా పేలుళ్ల తో రావణ దహనం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం లో అలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి కే కృష్ణయ్య, గ్రామ పెద్దలు అనంద్ గౌడ్, దండు సత్యానారయణ, అలంకుంట ఆంజనేయులు, పురుషోత్తం రెడ్డి, చెన్నప్ప,తంగిడి వెంకటయ్య, అశోక్ గౌడ్, పల్లె మారెప్ప, వాకిటి వాబయ్య, బాలు, చాకలి లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా దసరా పండుగ సంబరాలు**

**- రావణ దహనం తిలకించిన భక్తులు**

**శివ్వంపేట అక్టోబర్ 3 జనంసాక్షి :** మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివ్వంపేట లో దసరా పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన రావణ దహన కార్యక్రమానికి గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను తిలకించారు. నవీన్ గుప్తా ఏర్పాటుచేసిన వేదిక వద్దకు మహిళలు, ఆడపడుచులు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి రాత్రి వరకు అక్కడే బతుకమ్మ ఆటపాటలతో దసరా పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. స్రవంతి నవీన్ గుప్తా కూడా కుల మతాలకతీతంగా బతుకమ్మతోపాటు దసరా పండుగ వేడుకలను ప్రతిఏటా నిర్వహిస్తున్నారు. స్రవంతి నవీన్ గుప్తా, బతుకమ్మ దసరా సంబరాలు జరుపుకొని మండలానికి చెందిన ఆయా గ్రామ ప్రజలు నవీన్ గుప్తాను కలిసి ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిఏటా శివ్వంపేట మండల కేంద్రంలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయడంపై అన్ని గ్రామాల ప్రజలు స్రవంతి నవీన్ గుప్తాను మనస్ఫూర్తిగా అభినందించారు.

# డబ్బులు డిమాండ్ చేసిన ఎస్సై రవీందర్ పై వేటు



రవీందర్ ఎస్సై ఒక వ్యక్తి నుండి డబ్బులను అడిగినందుకు గాను, సంబంధిత వ్యక్తి డబ్బులు ఇవ్వలేనని మనస్థాపానికి లోనై నదిలోకి దూకి అదృశ్యమయ్యాడు. అందుకు సంబంధించి మిస్సింగ్ అయిన వ్యక్తి యొక్క భార్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో, ఎస్పీ సంగారెడ్డి డీఎస్పీ ద్వారా ప్రాథమిక విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు రూరల్ ఎస్సై పై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేసి, మల్టీ జోన్-%××% ఐజీ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఏ స్థాయి లో ఉన్న వారైన శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

**పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్...**

**అనుమానాస్పద మృతి కేసులో సెటిల్మెంట్**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న చంద్రాస్ లాడ్జిలో ఈ నెల 2న ముగ్గురు వ్యక్తులు అద్దెకు తీసుకొని అందులో ఉన్నారు. అదే రోజు లక్ష్మణ్ (36) అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు సమాచారం. సంగారెడ్డిలోని చంద్రాస్ లాడ్జిని జోగిపేటకు చెందిన లోకేష్ లీజుకు తీసుకుని కొనసాగిస్తున్నారు. అయితే లాడ్జిలో మృతి చెందిన కేసులో సెటిల్మెంట్ కోసం ఎస్సై ఆ లాడ్జి నిర్వాహకుడైన లోకేష్ నుంచి రూ. 10 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బుల కోసం లాడ్జ నిర్వాహకుడు లోకేష్ ను మూడు రోజులపాటు స్టేషన్లో ఎస్సై రవీందర్ హింసించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రూ.లక్ష మృతుని కుటుంబానికి నష్టపరిహారం కడతానని లోకేష్ ఒప్పుకొన్నట్లు అతని భార్య ద్వారా సమాచారం. అయితే పది లక్షలకు సెటిల్మెంట్ చేసుకోవాలని ఎస్సై ఒత్తిడి చేయడంతోనే చేసేది లేక లోకేష్ గత నెల 30న శివంపేట బ్రిడ్జ్ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు అతని భార్య ఆరోపిస్తున్నారు. వాగులో గల్లంతైన లోకేష్ ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. గతంలో లోకేష్ దంపతుల మధ్య చిన్న చిన్న గొడవలు వస్తుండడంతో పోలీసులు ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఇప్పుడిప్పుడే దంపతులు ఎదుగుతున్న సమయంలో ఎస్సై రవీందర్ తన భర్తను పొట్టన పెట్టుకున్నాడని లోకేష్ భార్య ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ భార్య ఫిర్యాదుతోనే ఎస్పీ రూరల్ ఎస్సై రవీందర్ ను సస్పెండ్ చేశారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**- భారస జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

**వనపర్తి టౌన్ అక్టోబర్ 3 జనంసాక్షి**



రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని బారాస వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అనేక సామాజిక కార్యక్రమాలు వనపర్తి పట్టణ శాఖ, వనపర్తి బారాస జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి వనపర్తి మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము తెలియజేశారు. బుధవారం ఉదయం 8 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ల పంపిణీ అనంతరం,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహం ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు, తెలిపారు.జిల్లాలోని యువకులందరూ ఈ రక్త దాన శిబిరంలో పాల్గొని సమాజానికి ఉపయోగపడే విధంగా అందరూ తమ వంతు పాత్ర పోషించాలని, వనపర్తి నియోజకవర్గం లో ఏ క్షతగాత్రులు కూడా రక్తం లేక మరణించకూడదని, సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలోని యువత అందరూ కూడా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## న్యామతాబాద్‌లో ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



**న్యాల్ కల్, అక్టోబర్ 03, (జనం సాక్షి) :**

మండలంలోని న్యామతాబాద్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ శ్రేణులు శరణప్ప, సంగమేష్ లో ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా శ్రేణులు రామ్ చందర్, అబ్రహం సంస్థ ఏర్పాటు, లక్ష్యం, విధివిధానాలపై యువతకు మార్గదర్శనం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ సేవలను గుర్తు చేస్తూ.. వారి మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉల్లాస్, నిర్మల్ కుమార్, శాంత కుమార్ నరసింహారెడ్డి గొల్ల షాంపూ, సుక్కప్ప, రూబెన్, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ చెరువులో మృతదేహం లభ్యం

**రేవల్లి అక్టోబర్ 03 (జనంసాక్షి)**



నాగర్ కర్నూల్ జిల్లా గుడిపల్లి గ్రామానికి చెందిన మదురాజు పర్వతాలు తండ్రి జోగయ్య ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు కలదు. ఇంట్లో నుండి సోమవారం రాత్రి వెళ్ళిపోయి తిరిగి రాకపోవడంతో అతని బార్య కవిత తేదీ 01-10-2025 రోజు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తేదీ 02.10.2025 రోజు మధ్యాహ్నం 01:30 గంటలకు పర్వతాలు రేవల్లి మండలంలోని నాగపూర్ ఊర చెరువులో గుర్తుతెలియని శవం కనిపించడంతో గ్రామస్తులు రేవల్లి మండల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న రేవల్లి మండల ఎస్సై రజిత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బార్య కవిత ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.



## మంత్రి దామోదర్ రాజనర్సింహాను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సంగారెడ్డి, అక్టోబర్ 3 (జనం సాక్షి)**
విజయదశమి పర్వదిన పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మంత్రి నివాసంలో మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రుద్ర కృష్ణ తో పాటు చిన్న చల్మెడ గ్రామానికి చెందిన నాయకులు ఉన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**రేవల్లి అక్టోబర్ 03 (జనంసాక్షి)**
ఆర్థిక ఇబ్బందులు భరించలేక తన వ్యవసాయ పొలంలో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మున్ననూరు గ్రామంలో చోటుచేసుకుంది. గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గోపాల్ పేట్ మండలంలోని మున్ననూరు గ్రామానికి చెందిన కావలి గోవిందు తండ్రి నరసింహ, వయసు 34 సంవత్సరాలు, ఆర్థిక ఇబ్బందుల వలన తేదీ 22-9-2025 రోజున సాయంకాలం తన వ్యవసాయ పొలం దగ్గర గడ్డి మందు తాగాడు. చికిత్స నిమిత్తం అతనిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో చనిపోయాడు. మృతుని భార్య కావలి బేబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి .. అనంత లోకాలకు



**పాపన్నపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి) :**
ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి చెందారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అబ్రియా గిరిజన తండాకు చెందిన లునావత్ చందర్ (36) వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. గురువారం ఉదయం చేపలు పట్టేందుకు పాతలింగాయిపల్లి శివారులో ఉన్న పెద్ద చెరువు వద్దకు వెళ్లి చేపల కోసం వల వేసి ఇంటికి వచ్చాడు. తిరిగి సాయంత్రం చెరువు వద్దకు వెళ్లి వలలో చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు. అక్కడే ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. దీంతో ఆ చెరువులో గాలించగా ఆచూకీ లభించలేదు. మరుసటి రోజు శుక్రవారం గాలించగా అతడి మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య బుజ్జీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.





# గాంధీజి జీవితం ఆదర్శం

**రాజాపూర్, అక్టోబర్ 2 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యాక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు నరహరి, శ్రీకాంత్ రెడ్డి, గోపినాథ్, మహిపాల్ రెడ్డి, నంబర్, తదితరులు పాల్గొన్నారు.

**గాంధీ ఆశయాలు అనుసరణీయం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3(జనం సాక్షి):**
జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు అనుసరణీయం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. గాందీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బిజెపి నాయకులు జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌లో గాందీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, నాయకులు జి.రఘువీర్ యాదవ్,శ్యామ్ సుందర్ గౌడ్,గోపాల్ యాదవ్,నక్క సత్యనారాయణ, హన్మంతు రావు,విజయ్ కుమార్ నవలే, తాజొద్దిన్, భీంశెన్ జోషి తదితరులు పాల్గొన్నారు.

**మహాత్మా గాంధీకి కాంగ్రెస్ నివాళి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3(జనం సాక్షి):**
జాతి పిత మహా త్మా గాంధీ 156వ జయంతి పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లొని మహాత్మా గాంధీ విగ్రహానికి టిపిసిసి సభ్యులు చిట్టెం. అభిజయ్ రెడ్డి పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ ఆశయ సాధనకై కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు ఎండి గౌస్, సూర్యమోహన్ రెడ్డి,కోట్ల రవీందర్ రెడ్డి, ఎమ్మెల్యే పిఏ చిట్టెం.మాధవ్ రెడ్డి, సతీష్ గౌడ్,ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్,లిఖి రఘు,కోట్ల మధుసూదన్ రెడ్డి, బండి.అనంద్, మహిమూద్ ఖురేషి, యూసఫ్ తాజ్, వెంకుగౌడ్, మారుతీ, హసనుద్దీన్,అఖిల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, అహ్మద్ లాఠీ, జలీల్, ఎరుకలి వెంకటయ్య,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్ర భక్తులకు అల్పాహారం అందజేత



**న్యాల్ కల్, అక్టోబర్ 03, (జనం సాక్షి) :**
మహారాష్ట్రలోని ప్రఖ్యాత భవాని మాత పుణ్యక్షేత్రం.."తుల్జాపూర్ భవాని మాత"ను దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు స్థానిక భక్తులు అల్పాహారం, ఫలాలను అందజేశారు. వందలాదిగా పాదయాత్రగా తరలి వెళ్తున్న కొత్త జనానికి శుక్రవారం మండలంలోని మల్గి గ్రామానికి చెందిన భక్తుడు, తాజా మాజీ సర్పంచ్ జడ్గొండ మారుతి, భక్తులు విట్టల్, దత్తు, నగేష్, తదితరులు అల్పాహారాన్ని అందజేశారు.

## గాలి కుంటి వ్యాధుల నివారణపై సమీక్ష

**గట్టు, అక్టోబర్03(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో భారత ప్రభుత్వం, పశుసంవర్ధక మరియు పాల ఉత్పత్తుల శాఖ సంయుక్త కార్యదర్శి కె. గురుమూర్తి ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద ఉన్న గట్టు మండలాన్ని సందర్శించి, పశువుల టీకా కార్యక్రమం సహా రైతులకు సంబంధించిన పలు పథకాల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా గట్టు మండలంలోని తుమ్మల చెరువు, జోగన్ గట్టు, తారాపురం, ఎల్లందొడ్డి గ్రామపంచాయతీలలో రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై, వారివద్ద నుంచి సమస్యలను తెలుసుకున్నారు. పశువుల టీకా కార్యక్రమం (ఎఫ్ఎండి) ఎలా చేస్తున్నారు, ఎప్పుడూ చేస్తారని ఆరా తీశారు. కృత్రిమ గర్భధారణ, గోపాల మిత్ర పథకాల పురోగతిని సమీక్షించారు.

అదేవిధంగా ప్రస్తుతం రైతులు ఎదుర్కొం టున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పి స్తామని తెలిపారు. భవిష్య భారత్ సిఎస్‌సి కేంద్రాల పనితీరును పరిశీలించి, రైతులకు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈపర్యటనలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చెన్నయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డా. నవీన్ చంద్ర, డా. ప్రియాంక, నీతి ఆయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్ ఇతరులు పాల్గొన్నారు.



## తాటికుంటలో ఇరువర్గాలు ఘర్షణ



**మల్దకల్ అక్టోబర్ 3 (జనంసాక్షి)**
మండల పరిధిలోని తాటికుంట గ్రామానికి చెందిన మాలరాజు,అన్న చెన్నయ్య మధ్య గత కొంతకాలం నుండి గేట్ల పంచాయతీ జరుగుతుంది. శుక్రవారంఆస్తి విషయాలలో ఘర్షణ పడగా రాజుకు తలకు బలమైన గాయాలు కాగా గద్వాల్ గవర్నమెంట్ హాస్పిటల్‌కు అంబులెన్స్ లోతరలించడం జరిగింది. మండలంలోని రోజురోజుకు పొలం తగాదాలు వల్ల కుటుంబాలు నాశనమై జీవితాలు కోల్పోతున్నారు.